క్లుప్తంగా

విజయవంతం చేయాలి

జనగామ రూరల్: ఈ నెల 30వ తేదీన గీతాశ్రమం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జగన్నాథస్వామి రథయాత్రను విజయవంతం చేయాలని ధనుంజయ పండిత్ దాస్ కోరారు. జిల్లా కేంద్రంలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రతి ఏటా గీతాశ్రమం ఆధ్వర్యంలో జగన్నాథస్వామి రథయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 30న నిర్వహించనున్న రథయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

పేదల సొంతింటి కల నెరవేరుతోంది

బచ్చన్నపేట: కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల నెరవేరుతోందని జాతీయ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ చల్ల ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడారు. గత పదేళ్ల బీఆర్‌ఎస్ హయాంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో కాలయాపన చేశారే తప్ప ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. నాయకులు తదితరులు ఉన్నారు.

భూమిపూజ



ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ముగ్గుపోసి భూమిపూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తరిగొప్పుల: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదోడి సొంతింటి కల నేరవేరుతుందని బీసీ సెల్ ఉపాధ్యక్షుడు శెట్టి సదయ్య అన్నారు. మంగళవారం నర్సాపూర్ గ్రామానికి చెందిన పలువురు ఇందిరమ్మ లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఇరుమల్ల సమ్మయ్య, బాషబోయిన కళ్యాణి, ఎర్రబెల్లి అంజయ్య, మ్యాడల వెంకటేష్, గుంటి గట్టయ్య, బచ్చు శ్రీనివాస్, గుంటి బంతి, అల్లిబిల్లి రాజు, మామిడాల రాజు, కమలాకర్, రాజయ్య, శ్రీను పాల్గొన్నారు.

పెంబర్తిలో సినిమా షూటింగ్




షూటింగ్‌ను ప్రారంభిస్తున్న వేణు

జనగామ రూరల్: పెంబర్తి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ చండికా సోమేశ్వరస్వామి ఆలయంలో ఎర్ర మందారాలు సినిమా షూటింగ్‌ను ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ రీజియన్ జిల్లా అధ్యక్షుడు గొలనకొండ వేణు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్ర మందారాలు సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని ప్రేక్షకుల ఆదరణ పొంది ఘన విజయం సాధించాలని కోరారు. కార్యక్రమంలో సినిమా నిర్మాత జగన్నాథం గౌడ్, దర్శకుడు యుగేందర్, కథనాయకుడు రాజ్‌కుమార్, ఆర్టీసీ బీసీ సంఘం నర్సంపేట డిపో అధ్యక్షుడు మోహన్ పాల్గొన్నారు.

బైక్–బొలెరో ఢీ.. ఇద్దరికి గాయాలు

రఘునాథపల్లి: మండలకేంద్రంలోని అండర్ పాస్ వద్ద మంగళవారం మధ్యాహ్నం బొలెరో వాహనం బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఒకరి కాలు విరుగగా, మరొకరికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం.. భూపాలపల్లికి చెందిన పెనిగొండ మహేష్ మండలంలోని గబ్బెటలోని తన మేనమామ ఇంటికి వచ్చాడు. మహేష్ తన బంధువు చిట్యాల సంపత్‌తో పనుల నిమిత్తం బైక్‌పై రఘునాథపల్లికి వెళ్లారు. బస్టాండ్ సమీపంలోని అండర్‌పాస్ వద్ద జనగామ నుంచి హనుమకొండ వైపు వెళ్తున్న బొలెరో వాహనం బైక్‌ను ఢీ కొట్టింది. దీంతో మహేష్ కాలు విరుగగా, సంపత్‌కు గాయాలయ్యాయి. స్థానికులు గుర్తించి క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో జనగామ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మహేష్ మేనమామ చిట్యాల సారయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

చికిత్స పొందుతున్న వృద్ధుడి మృతి



రాజయ్య (ఫైల్)

నర్మెట: మచ్చుపహాడ్‌కు చెందిన మామిడాల రాజయ్య (70) సోమవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పాముకాటుకు గురికాగా కుటుంబ సభ్యులు జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచనలమేర వరంగల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. మృతుడికి భార్య రాములమ్మతో పాటుగా వివాహితులైన కుమారుడు, కూతురు ఉన్నారు. నిరుపేద రాజయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

కుక్కల నుంచి కాపాడండి

● ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు



ఇటీవల జీడికల్‌లో కుక్కల దాడిలో గాయపడిన లేగదూడ (ఫైల్)

లింగాలఘణపురం: సారూ మా లేడ దూడలు, గొర్రెలు, మేకలు, కోళ్లను కుక్కల బారి నుంచి కాపాడండి అంటూ మంగళవారం మండలంలోని జీడికల్‌కు చెందిన పలువురు పాడి రైతులు, గొర్రెలు, మేకల కాపర్లు పోలీసుస్టేషన్‌ను ఆశ్రయించారు. గ్రామంలో కుక్కల సంఖ్య ఎక్కువై వ్యవసాయ బావుల వద్ద లేగ దూడలు, గొర్రెల మందలపై దాడి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు సుమారు ఏడెనమిది లేగ దూడలపై, 30 గొర్రెలు, మేకలపై దాడి చేశాయని, కోళ్లను తింటున్నాయని, రోడ్లపై బైక్‌లు, కార్లల్లో వెళ్తున్న వారి వెంటబడి తరుముతూ భయాందోళనకు గురి చేస్తున్నాయని తమ ఇబ్బందులను మొర పెట్టుకున్నారు. రైతులు కొండబోయిన సంపత్, శ్రీనివాసు, మల్లయ్య, రాములు, కిష్టయ్య, మద్దెబోయిన మల్లయ్య తదితర రైతులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



నర్మెట: చెక్కులు పంపిణీ చేస్తున్న నర్సింహారెడ్డి

నర్మెట: సీఎం రేవంత్ రెడ్డి బడుగు, బలహీణ వర్గాల పక్షపాతని డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన అమ్మాపురానికి చెందిన మోతె ఉప్పలమ్మకు రూ. 7,500, బర్రె ప్రేమలత చంద్రారెడ్డికి రూ. 60 వేలు, ఇప్పలగడ్డకు చెందిన బండి స్వరూపకు మంజూరైన రూ. 60 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, కొన్నె అంజయ్య, అనందాసు నాగరాజు, ఇట్టబోయిన శ్రీను, హరియానాయక్, యాదగిరి , బూస అంజయ్య, హరియా నాయక్, గద్దల యాకూబ్, శ్రీధర్, మహేష్ పాల్గొన్నారు.

ఇరాన్‌పై అమెరికా దాడిని ఖండిస్తూ నిరసన



నిరసన తెలుపుతున్న నాయకులు

జనగామ రూరల్: ఇరాన్‌పై అమెరికా చేసిన బాంబుదాడులను ఖండిస్తూ అఖిల భారత వామపక్ష పార్టీల పిలుపుమేరకు సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్కు సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు మాట్లాడుతూ ప్రపంచ శాంతిని కోరుకునే ప్రజాస్వామిక వాదులందరూ ఇరాన్‌పై అమెరికా చేపడుతున్న యుద్ధానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుంచు విజేందర్ మంగ బీరయ్య, అజ్మీర సురేష్, వెంకటేష్, మల్లేష్ రాజ్, కోయల్ కార్ శివాజీ, మోటే శ్రీశైలం, బి చంద్రయ్య, ఎం సుదర్శన్, పి.ఐలయ్య, రవి, జి.నాగరాజు, యాదలక్ష్మి ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాత్రికి రాత్రే దర్గా కూల్చివేత



దర్గాను కూల్చివేసిన ప్రాంతాన్ని చూపిస్తున్న బాధిత రైతు

తరిగొప్పుల: మండలకేంద్రం నుంచి అంకుషాపూర్ గ్రామానికి వెళ్లే మార్గంలోని దర్గాను గుర్తుతెలియని వ్యక్తులు రాత్రికి రాత్రే నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా బాధిత రైతు మాట్లాడుతూ మా తాత చిలువేరు నాగయ్య అంకుషాపూర్ వెళ్లే మార్గంలో 56 సర్వేనంబర్‌లో 40 ఏళ్ల క్రితం 1885 ఈ దర్గాను స్థాపించడం జరిగిందన్నారు. నాటి నుంచి నేటి వరకు పూజలు చేస్తున్నామని తెలిపారు. ఇదిలా ఉండగా సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పొక్లెయినర్ సాయంతో దర్గాను నేలమట్టం చేసి ఆనవాళ్లు లేకుండా చేశారని నీలోల్ల సాయన్న ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్, రెవెన్యూశాఖ అధికారులు స్పందించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కొంరెల్లి, చిలువేరు శ్యాం, చిలువేరు శోభ, నీలోల్ల శైలజ, నీలోల్ల ఇస్తారి, యాదమ్మ, సిరిగిరి లచ్చమ్మ ఉన్నారు.

జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కేవీపీఎస్ నాయకులు

జనగామ రూరల్: ఈనెల 26,27 తేదీల్లో నిర్వహించనున్న కేవీపీఎస్ సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతుల వాల్ పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. 26 27 తేదీల్లో లింగాలగణపురం మండలం వనపర్తి గ్రామం శ్రీలక్ష్మిగార్డెన్‌లో సామాజిక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేవీపీఎస్ జిల్లా నాయకులు ఎలేంద్ర, మానిక సునీత, లక్ష్మి, ప్రశాంతి, షాలిని. ఉపేంద్ర, కవిత, యాకమ్మ, లావణ్య, భానుప్రియ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

‘హామీల అమలులో విఫలం’



మాట్లాడుతున్న రమణారెడ్డి

బచ్చన్నపేట: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఇప్పటి వరకు రెండు సార్లు రైతు భరోసాను వేయలేదన్నారు. ఎన్నికల లబ్ధి కోసమే సంబురాలు జరుపుకుంటోందన్నారు. మండల అధ్యక్షులు చంద్రారెడ్డి, నాయకులు సిద్ధిరాంరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఆజామ్, నరేందర్, అనిల్‌రెడ్డి, వేణుగోపాల్, హరిప్రసాద్, భానుచందర్, రాజు పాల్గొన్నారు.

చిల్పూరు: సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు



జనగామ రూరల్: గానుగపహాడ్‌లో..



‘రైతు భరోసా’ సంబురాలు

రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతు భరోసా జమ అయిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు, రైతులు జిల్లా వ్యాప్తంగా మంగళవారం సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని, ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి ఆదర్శవంతమైన పాలన సాగిస్తున్నారని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కొడకండ్లలో..



పాలకుర్తి టౌన్: పాలకుర్తిలో..

నర్మెట చౌరస్తాలో..





తరిగొప్పులలో..



జఫర్‌గఢ్‌లో.. ప్రజాప్రతినిధులు, నాయకులు

రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యం

సాక్షి నెట్‌వర్క్: రైతుల ఆర్థికాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అధికారులు, ప్రజాప్రతినిధులు అన్నారు. మంగళవారం పలు మండలాల్లోని రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను వారు వీక్షించి మాట్లాడారు. వ్యవసాయం దండుగ కాదు.. పండుగ చేయాలన్న సంకల్పంతో సీఎం కృషి చేస్తున్నారన్నారు. వానాకాలం సీజన్‌కు ముందే రైతు భరోసా పథకం కింద తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేయడం చరిత్రాత్మకమన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, ఆర్డీఓ గోపిరామ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీలత, డీఆర్‌డీఓ వసంత, వ్యవసాయశాఖ ఏడీ పరశురాం, అధికారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జనగామ రూరల్: ఓబుల్‌కేశవాపూర్ రైతు వేదికలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తదితరులు



బచ్చన్నపేట రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్



రఘునాథపల్లి రైతు వేదికలో మాట్లాడుతున్న రాంబాబు



నర్మెట: రైతు నేస్తం సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న రైతులు, అధికారులు



పాలకుర్తి: వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులు, రైతులు



చిల్పూరు: సీఎం ముఖాముఖిలో పాల్గొన్న మండల ప్రత్యేకాధికారి మాధవీలత తదితరులు



తరిగొప్పుల: వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న తహసీల్దార్, రైతులు



దేవరుప్పుల: వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన ఎంపీడీఓ శ్రీధర్‌రావు, రైతులు

ఉపాధ్యాయుడికి సన్మానం



కుమారస్వామిని సన్మానిస్తున్న విద్యార్థిసంఘాల నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఛాగల్లు గ్రామానికి చెందిన కుమారస్వామి అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన పిల్లలను పాంనూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చేర్పించి చదివిస్తుండగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సదరు ఉపాధ్యాయుడిని పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లకావత్ చిరంజీవి, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎండీ.యానస్ తదితరుల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కుమారస్వామిని ఇతర ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని, ప్రతీ ప్రభుత్వ ఉపాధ్యాయుడు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని, అప్పుడే ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు.

పల్లాకు పరామర్శ



ఎమ్మెల్యే పల్లాకు ప్రసాదం ఇస్తున్న నాయకులు

జనగామ రూరల్/దేవరుప్పుల/బచ్చన్నపేట: ఇటీవల ప్రమాదానికి గురై శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్‌లోని తన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా పల్లా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పల్లా సుందర్ రాంరెడ్డి తదితరులు ఉన్నారు. అలాగే జనగామకు చెందిన మాజీ కౌన్సిలర్ జూలకంటి లక్ష్మీ, శ్రీశైలం, ముస్త్యాల దయాకర్, గుర్రం భూలక్ష్మి నాగరాజు తదితరులు పల్లాను పరామర్శించారు. దేవుని ప్రసాదం ఆయనకు ఇచ్చి త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి రావాలని ఆకాంక్షించారు. బచ్చన్నపేట బీఆర్‌ఎస్ మండల నాయకులు గంగం సతీష్‌రెడ్డి, దూడల కనకయ్య, కోనేటి స్వామి, ఆజామ్, వెంకట్‌రెడ్డి తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

తెలుగు బోధనకు దరఖాస్తుల ఆహ్వానం

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో తాత్కాలిక పద్ధతిన తెలుగు బోధించేందుకు ధ్వే తెలుగు, బీఈడీ చేసిన అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సునిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26వ తేదీన డెమో నిర్వహించబడునని, ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు, జిరాక్స్ ప్రతిని కూడా తీసుకుని రావాలని కోరారు.

వైభవంగా అష్టదళ పాద పద్మారాధన పూజ



పూజలో పాల్గొన్న భక్తులు

చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం భక్తజన సందోహం మధ్య గోవింద నామస్మరణతో అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ వైభవంగా అష్టదళ పాద పద్మారాధన పూజ నిర్వహించారు. ఆలయ ఈఓ భాగం లక్ష్మీప్రసన్న, ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ధర్మకర్తలు గనగోని రమేష్, తాళ్లపల్లి బుచ్చయ్య, రత్నాకర్‌రెడ్డి, చల్ల వెంకటరమణాదేవి, గోలి రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల మోహన్, వీరన్న, లక్ష్మి, మల్లికార్జున్, మహేష్, గాదె శేఖర్, హరిశంకర్, రాజేష్, విశాల్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

రక్తదానం

జనగామ రూరల్: పట్టణంలోని హైదారాబాద్ రోడ్డులో ఉన్న ఎస్‌బీఐ బ్రాంచిలో బ్యాంకు ప్రారంభించి 70 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ వేములవాడ రాజేష్‌చంద్ర, ఏసీబీ బ్యాంక్ చీఫ్ మేనేజర్ జి. దర్గా ప్రసాద్, కే సురేష్, రమేష్, అనిల్‌కుమార్, డాక్టర కరుణాకర్‌రాజు, డాక్టర్ దివ్య తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్‌నాగారంలో వైద్యశిబిరం

తరిగొప్పుల: మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హస్పిటల్ సూరారం సహకారంతో ఏపీ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అబ్దుల్‌నాగారంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గ్రామం నుంచి ఆస్పత్రి యాజమాన్యమే బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి తీసుకువెళ్లి ఆపరేషన్ అనంతరం వారిని ఇంటి వద్ద దింపడం జరుగుతుందని శిబిరం ఇన్‌చార్జ్ వినేష్, వెంకట్, ఓబుల్‌రెడ్డి తెలిపారు.

క్రీడా దుస్తుల పంపిణీ

తరిగొప్పుల: అబ్దుల్‌నాగారం ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏపీ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి మంగళవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. హెచ్‌ఎంలు వెంకట్‌రెడ్డి, వీరస్వామి, ఏఏపీసీ చైర్‌పర్సన్ పారిజాత, ఉపాధ్యాయులు సంతోష్‌కుమార్, సుదర్శన్‌బాబు, పైడి రాజు, మధు, సుజాత, స్వరూప పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం

కొడకండ్ల: త్వరలో జరుగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను మెజార్టీ స్థానాల్లో గెలిపించుకుని సత్తా చాటుదామని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ అన్నారు. మంగళవారం లక్ష్మక్కపల్లి, పెద్దబాయితండ, రామన్నగూడెం, బోడోనికుంటతండ, చెరువు ముందుతండ, మొండ్రాయి, గిర్నితండ, మైదంచెరువుతండల్లో నిర్వహించిన సన్నాహక సమావేశాల్లో రామోజీ మాట్లాడారు.

రాము, అభిమన్‌గాంధీ, జ్యోతి, వెంకటేశ్వర్‌రావు, సోమరాములు, ప్రేమ్‌కుమార్, రాజిరెడ్డి, సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

దేవరుప్పుల: కడవెండిలో అకాల మరణం పొందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బొందుగుల కొండయ్య మృతదేహానికి బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

మంత్రిని కలిసిన మండల అధ్యక్షుడు

బచ్చన్నపేట: వ్యవసాయ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం మండల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని వారిని కోరగా సానుకూలంగా స్పందించారని బాల్‌రెడ్డి తెలిపారు.

దహన సంస్కారాలకు ఇబ్బందులు



పిచ్చిమొక్కల మధ్య ఉన్న శ్మశాన వాటిక

చిల్పూరు: రాజవరం గ్రామంలోని శ్మశాన వాటికలో పిచ్చి మొక్కలు పెరగడంతో మంగళవారం దహన సంస్కారాలకు వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గతంలో ప్రజా ప్రతినిధులు ఉండగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుభ్రం చేయించే వారు. ప్రస్తుతం ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు పట్టించుకోక పోవడంతో సమస్య పెరిగిపోయింది. అధికారులు స్పందించి చివరి మజిలీ అయిన శ్మశాన వాటికలో సమస్యలు లేకుండా చేయాలని పలువురు కోరారు.